# 14.(54)

దా.కీ 121

పల్లవి: కొండల తట్టు కనులెత్తుచున్నాను నాకు సాయమెచ్చట నుండి వచ్చును

1. భూమి యాకాశముల సృజించిన యెహోవా వలన సాయము కల్గున్ ॥కొండల॥

2. నీ పాదము తొట్రిల్ల నీయడు నిన్ను కాపాడు వాడు కునుకడు ॥కొండల॥

3. ఇశ్రాయేలును కాచు దేవుడు కునుకడు నిద్రపోడు ఎన్నడు ॥కొండల॥

4. యెహోవాయే నిన్ను కాపాడును కుడిప్రక్క నీడగా నుండును ॥కొండల॥

5. పగటెండ రాత్రి వెన్నెల దెబ్బ నీకు తగులకుండ కాపాడును ॥కొండల॥

6. ఎట్టి అపాయమైన రాకుండ ఆయన నీ ప్రాణము కాపాడున్ ॥కొండల॥

7. ఇది మొదలుకొని నిత్యము నీ రాకపోకలందు నిను కాపాడున్ ॥కొండల॥